- గుమ్మడిదల మండల వ్యాప్తంగా జోరందుకున్న బీఆర్‌ఎస్ ప్రచారం

# విజయం బీఆర్‌ఎస్‌దే




గుమ్మడిదల, అక్టోబర్ 22: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు హ్యాట్రిక్ విజయానందించాలని ప్రచారం చేస్తున్న మండల నాయకులకు విశేష స్పందన వస్తున్నది. ఆదివారం జడ్పీటీసీ కుమార్‌గౌడ్, మండలంలోని మంభాపూర్‌లో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్‌హుస్సేన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్ సర్కారుకు హ్యాట్రిక్ విజయానందించాలని ఓటర్లను కోరారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు.

పటాన్‌చెరును మరింత అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే అభ్యర్థి నవరత్నాల మేనిఫెస్టోను విడుదల చేసిన కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. ప్రతి ఇంటికీ సంక్షేమఫలాలు అందుతున్నాయని, ప్రతి గ్రామం మోడల్ గ్రామాలుగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రచారం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 55 పంచాయతీలను అద్భుతంగా అభివృద్ధి చేసిన నాయకుడు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అని తెలిపారు. అభివృద్ధిలో దూసుకపోతున్న నాయకుడికి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.






మంభాపూర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రామచంద్రాపురం, అక్టోబర్ 22 : అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. ఆదివారం ఆర్సీపురం డివిజన్‌లోని మెథడిస్ట్ చర్చిలో యూత్ ఫెలోషిప్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం చర్చిలో పాస్టర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, మంజుల పాల్గొన్నారు.




